రాగం: అభేరి

తాళం: ఆది

ఏమని పొగడుదుమే యిక నిన్ను
ఆమనిసొబగుల అలమేల్మంగ

1. తెలిగన్నుల నీతేటలేకదవే
వెలయగ విభునికి వెన్నెలలు
పులకలమొలకలపొదు లివికదవే
పలుమరు బువ్వులపానుపులు

2. తియ్యనినీమోవితేనెలే కదవే
వియ్యపురమణుని విందు లివి
ముయ్యకమూసినమొలకనవ్వకదె
నెయ్యపుగప్రపునెరిబాగాలు

౩. కైవసమగునీకౌగిలేకదవే
శ్రీవేంకటేశ్వరుసిరినగరు
తావుకొన్న మీతమకములేకదే
కావించిన మీకల్యాణములు